www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

# సూర్య చిత్ర


ENTERTAINMENT UNLIMITED

శుక్రవారం 13 అక్టోబర్ 2023










# దసరా సినిమాల రన్‌టైమ్...


లోపల పేజీల్లో...





కవర్ స్టోరీస్... 3వ పేజీలో

బిగ్‌బాస్ షో ... 4వ పేజీలో








ఓటీటీ,థియేటర్ రిలీజ్‌లు
... 5వ పేజీలో

డైరెక్టర్స్ స్పెషల్
... 8వ పేజీలో








సూర్య చిత్ర కథానాయిక
... 7వ పేజీలో

# దసరా సినిమాలు.. ఏ సినిమా రన్ టైమ్ ఎక్కువంటే..

**మరి సంక్రాంతి బరిలో ప్రేక్షకుల ప్రశంసలు అందుకొని నిలబడి భారీ వసూళ్లు సొంతం చేసుకునే సామర్థ్యం ఏ మూవీకి ఉందనేది తెలియాలంటే ఎదురు చూడాల్సిందే. దసరా బరిలో ఈ ఏడాది ఏకంగా ఐదు సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. అందులో నాలుగు చిత్రాలు పాన్ ఇండియా బ్రాండ్ తో వస్తూ ఉండగా ఒక్క బాలయ్య మూవీ మాత్రమే తెలుగులో రిలీజ్ అవుతోంది.**

ఈ సినిమాలు ఒకసారి చూసుకుంటే కోలీవుడ్ నుంచి ఇళయదళపతి విజయ్ హీరోగా నటించిన లియో మూవీ థియేటర్స్ లోకి అక్టోబర్ 19న వస్తోంది. అదే రోజు భగవంత్ కేసరి తెలుగులో రిలీజ్ అవుతోంది. అక్టోబర్ 20న టైగర్ నాగేశ్వరరావు పాన్ ఇండియా రేంజ్ లో ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. కన్నడం నుంచి సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ నటించిన ఘోస్ట్ మూవీ అక్టోబర్ 19న పాన్ ఇండియా లెవల్ లోనే రిలీజ్ కాబోతోంది. బాలీవుడ్ నుంచి టైగర్ ష్రాఫ్ హీరోగా తెరకెక్కిన గణపత్ మూవీ అక్టోబర్ 20న థియేటర్స్ లోకి వస్తోంది. తెలుగు, తమిళ్, హిందీ భాషలలో ఈ చిత్రం రిలీజ్ అవ్వనుంది. వీడియో వైరల్ ఈ సినిమాల రన్ టైం ఇప్పటికే లాక్ అయ్యింది. టైగర్ నాగేశ్వరరావు మూవీ రన్ టైం రెండు గంటల రెండు నిమిషాల నిడివితో ఉంది. దళపతి లియో మూవీ మూవీ రెండు గంటల 44 నిమిషాల నిడివి ఉంటుంది. భగవంత్ కేసరి మూవీ రెండు గంటల 35 నిమిషాలు ఉందంట. శివరాజ్ కుమార్ ఘోస్ట్ మూవీ రెండు గంటల ఏడు నిమిషాలు, టైగర్ ష్రాఫ్ గణపత్ మూవీ 2 గంటల 10 నిమిషాలు నిడివి ఉందని తెలుస్తోంది. ఈ చిత్రాలు దేనికవే ప్రత్యేకమైనవి కావడం విశేషం. లియో, ఘోస్ట్ మూవీస్ మాఫియా బ్యాక్ డ్రాప్ కథలతో వస్తున్నాయి. భగవంత్ కేసరి, గణపత్ సినిమాలు కమర్షియల్ యాక్షన్ ఎంటర్టైనర్స్ గా థియేటర్స్ లోకి రాబోతున్నాయి. టైగర్ నాగేశ్వరరావు పీరియాడిక్ బయోపిక్ స్టోరీగా సందడి చేయడానికి రెడీ అవుతోంది. ఈ సినిమాలు అన్నింటిపైనా పాజిటివ్ బజ్ ఉంది. మరి సంక్రాంతి బరిలో ప్రేక్షకుల ప్రశంసలు అందుకొని నిలబడి భారీ వసూళ్లు సొంతం చేసుకునే సామర్ధ్యం ఏ మూవీకి ఉందనేది తెలియాలంటే ఎదురు చూడాల్సిందే. వీటిలో అన్నిటికంటే ఎక్కువ నిడివి ఉన్న చిత్రం లియో. అయితే యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో ఉంటూ స్పీడ్ స్క్రీన్ ప్లే కారణంగా లోకేష్ కనగరాజ్ సినిమాలు చాలా వేగంగా పూర్తయిపోయినట్లు ఉంటాయి.

టాలీవుడ్ లో దసరా పండక్కి బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ క్లాష్ చూడబోతున్నాం. హాలిడేస్ని క్యాష్ చేసుకోడానికి వివిధ భాషలకు చెందిన ఐదు క్రేజీ చిత్రాలు ఈసారి బరిలో దిగుతున్నాయి. 'భగవంత్ కేసరి' 'టైగర్ నాగేశ్వర రావు' వంటి రెండు స్ట్రెయిట్ తెలుగు సినిమాతో పాటుగా 'లియో' (తమిళ్), గణపత్ (హిందీ), ఘోస్ట్ (కన్నడ) వంటి డబ్బింగ్ చిత్రాలు ఒకేసారి విడుదల కాబోతున్నాయి. అందుకే ఈ ఫెస్టివల్ సీజన్ కోసం సినీ అభిమానులతో పాటుగా సినీ వర్గాలు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. మరో వారం రోజుల్లో థియేటర్లలోకి రాబోతున్న ఈ సినిమాల సెన్సార్ కార్యక్రమాలు ఇప్పటికే పూర్తయ్యాయి. వాటి సెన్సార్ సర్టిఫికేట్స్, రన్టైమ్ వివరాలు ఇప్పుడు చూద్దాం!



**'భగవంత్ కేసరి':**

నరసింహ నందమూరి బాలకృష్ణ హీరోగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ భగవంత్ కేసరి'. తండ్రీ కూతుళ్ళ అనుబంధం నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా నటించగా, శ్రీలీల కీలక పాత్ర పోషించింది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. అక్టోబర్ 19న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డ్ 'యూ/ఎ' (/) సర్టిఫికేట్ జారీ చేసింది. సినిమా నిడివి 2 గంటల 35 నిమిషాలు వచ్చినట్లు తెలుస్తోంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈ మూవీని నిర్మించారు.



**'టైగర్ నాగేశ్వరరావు':**

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న బయోగ్రాఫికల్ పీరియడ్ యాక్షన్ థ్రిల్లర్ 'టైగర్ నాగేశ్వర రావు'. ఇది ఆయనకు ఫస్ట్ పాన్ ఇండియా మూవీ. స్టూవర్ట్ పురంలో పేరుమోసిన గజదొంగ నాగేశ్వరరావు జీవిత కథ ఆధారంగా ఈ సినిమా తెరకెక్కుతోంది. 'దొంగాట' ఫేమ్ వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నూపూర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అక్టోబర్ 20న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది. దీనికి సెన్సార్ సభ్యులు 'యూ/ఎ' (/) సెర్టిఫికెట్ జారీ చేసినట్లు తెలుస్తోంది. సినిమా 3 గంటలు 01 నిమిషాలు వచ్చింది. ఈ ఏడాదిలో ఎక్కువ రన్ టైమ్ కలిగిన మూవీ ఇదేనని చెప్పాలి. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పై అభిషేక్ అగర్వాల్, మయాంక్ సింఘానియా ఈ చిత్రాన్ని నిర్మించారు.

**'లియో':**

కోలీవుడ్ హీరో విజయ్, డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న తమిళ చిత్రం లియో. ఇందులో త్రిష కృష్ణన్ హీరోయిన్ గా నటిస్తుండగా.. సంజయ్ దత్, అర్జున్ సర్జా కీలక పాత్రలు పోషిస్తున్నారు. అక్టోబర్ 19న తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో భారీ ఎత్తున విడుదల కాబోతుంది. ఈ యాక్షన్ థ్రిల్లర్ కు సెన్సార్ బోర్డు 'యు/ఎ' (/) సెర్టిఫికేట్ ఇచ్చింది. సినిమా నిడివి దాదాపు 2 గంటల 44 నిమిషాలు వచ్చినట్లు తెలుస్తోంది. సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ బ్యానర్ పై లలిత్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. తెలుగులో సితార ఎంటర్టైన్మెంట్స్ వారు రిలీజ్ చేస్తున్నారు.

**'ఘోస్ట్':**

కన్నడ హీరో శివరాజ్ కుమార్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ఘోస్ట్'. ఈ హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ కు శ్రీని దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. అక్టోబర్ 19న పాన్ ఇండియా స్థాయిలో కన్నడ, తెలుగు, తమిళ, హిందీ, మలయాళం భాషల్లో ఈ చిత్రం థియేటర్లలోకి రాబోతోంది. ఈ సినిమా 2 గంటల 07 నిమిషాల నిడివితో సెన్సార్ అయినట్లు సమాచారం. సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సందేశ్ నాగరాజ్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

**గణపత్:**

బాలీవుడ్ హీరో టైగర్ ష్రాఫ్, కృతి సనన్ జంటగా నటించిన సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ 'గణపత్'. 'ఎ హీరో ఈజ్ బోర్న్' అనేది దీనికి ట్యాగ్ లైన్. ఇందులో బిగ్ బీ అమితాబ్ బచ్చన్ కీలక పాత్రలో నటించారు. మొదటి భాగాన్ని పాన్ ఇండియా స్థాయిలో తెలుగు తమిళ హిందీ భాషల్లో ఈ అక్టోబర్ 20న థియేటర్లలోకి తీసుకొస్తున్నారు. ఈ సినిమా నిడిబి 2 గంటల 10 నిమిషాలు వచ్చినట్లు తెలుస్తోంది. వికాశ్ బల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పూజా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై జాకీ భగ్నాని దాదాపు 200 కోట్ల బడ్జెట్ తో నిర్మించారు.

ఇలా ఐదు యాక్షన్ మూవీస్ ఈ విజయ దశమికి ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ తో కావాల్సినంత సందడి చేస్తున్నాయి. ఎన్ని సినిమాలొచ్చినా టాలీవుడ్ లో మాత్రం తెలుగు సినిమాలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. మరి బాక్సాఫీస్ వద్ద ఏం జరుగుతుందో, ఏవేవి బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధిస్తాయో వేచి చూడాలి.



సూర్య చిత్ర



# డోన్ట్ అండరెస్టిమేట్ సీనియర్స్

ఏ రంగంలో అయినా సీనియర్లకు ప్రాధాన్యతనిస్తుంటారు. అనుభవజ్ఞులైన వారు ఉంటేనే బాగుంటుంది అని చెబుతుంటారు. కానీ సినిమా రంగంలో మాత్రం సీనియర్స్ అంటే రిటైర్ మెంట్..వారి వయసుకు తగ్గ పాత్రల్లో చూపించడం.. క్రమ క్రమంగా వారి క్రేజ్‌ను తగ్గించడం..వారి క్రేజ్‌ని అండరెస్మేట్ చేయడం అనేది కనిపిస్తుంటుంది. అయితే కొంత మంది సీనియర్ స్టార్ హీరోలు మాత్రం డోన్ట్ అండరెస్ట్ మేట్ సీనియర్స్ అంటున్నారు. మంచి కథ, కథకు తగ్గ దర్శకుడు కుదరాలే కానీ బాక్సాఫీస్ వద్ద లేటు వయసులోనూ వండర్స్ క్రియేట్



చేస్తామని నిరూపిస్తున్నారు. వారిపై అందిస్తున్న స్పెషల్ స్టోరీ మీ కోసం. విక్రమ్ బ్లాక్ బస్టర్‌తో సమాధానం...


యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ 'విశ్వరూపం' తరువాత ఆ స్థాయి సక్సెస్‌ని సొంతం చేసుకోవడానికి నాలుగేళ్లు పట్టింది. ఈ సినిమాతో అనేక సవాళ్లని ఎదుర్కొన్న కమల్ డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల బెదిరింపులని కూడా చవి చూడాల్సి వచ్చింది. అన్నింటిని అధిగమించి సినిమాని థియేటర్లలోకి తీసుకొచ్చి బ్లాక్ బస్టర్ సక్సెస్ని సొంతం చేసుకున్నారు. అయితే ఈ సినిమా తరువాత కమల్ వరుస ఫ్లావులని చూశారు. వయసు పెరగడం, సరైన కథలని ఎంచుకోకపోవడంతో ప్రేక్షకులకు, కమల్కు మధ్య గ్యాప్ ఏర్పడింది. దీంతో ఎలాంటి సినిమాతో మళ్లీ ప్రేక్షకుల్ని ఆకట్టుకోవాలి? అని ఎదురు చూస్తున్న వేళ 1986లో ఆయన నటించిన యాక్షన్ స్పై థ్రిల్లర్ 'విక్రమ్'కు కొనసాగింపుగా 'విక్రమ్'ని చేశారు. లోకేష్ కనగరాజ్ తన సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్‌గా నిలిచి కల్ట్ సినిమాల్లో సరికొత్త ఒరవడిని సృష్టించి మళ్లీ కమల్ని సక్సెస్ ట్రాక్లోకి తీసుకొచ్చింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.400 కోట్లకు మించి వసూళ్లని రాబట్టి ట్రేడ్ వర్గాలని విస్మయానికి గురి చేసింది. ఈ సినిమా అందించిన ఉత్సాహంతో 'ఇండియన్ 2', హెచ్ వినోద్ దర్శకత్వంలో కెహెచ్233, మణిరత్నంతో కెహెచ్ 234లని లైన్లో పెట్టారు.

# రివ్యూలపై హైకోర్టు సంచలన కామెంట్స్

సినిమా రివ్యూలపై ప్రస్తుతం భిన్న వాదనలు వినిపిస్తున్న నేపథ్యంలో కేరళ హైకోర్టు వీటిపై ఆసక్తికరైన తీర్పు వెళ్ళడిచింది. కేరళలో ఓ రోమాలింటే అద్యతే ప్రాణాయం చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు ముబీన్ రుయాఫ్ రివ్యూలపై హైకోర్టుని ఆశ్రయించారు. మూవీ రిలీజ్ అయిన వారం రోజుల వరకు తన సినిమాకి రివ్యూలు రాయకుండా నియంత్రించాలని పిటీషన్ వేశారు. దీనిపై కేరళ హైకోర్టు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. సినిమా పరువుకు భంగం కలిగించేలా, కించపరిచేలా ఉన్న రివ్యూలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేరళ పోలీసులకి ఆదేశాలు జారీ చేసింది. సినిమా బాగోలేదని చెప్పడం, సినిమా నాకు నచ్చలేదు అని రివ్యూల పేరుతో విమర్శలు చేయడంపై ప్రత్యేక దృూఎష్టి పెట్టాలని సూచిం చింది. సినిమాపై నిర్మాణాత్మక వి ఎ ం ం శ ల ం , అభిప్రాయాలు వ్యక్తం చేయడం తప్పులేదు కాని కావాలని నాశనం చేసే విధంగా ఉండకూడదని పేర్కొం ది.. స్వార్థ ప్రయోజనాలతో సినిమాను నాశనం చేసే విధంగా రివ్యూలు రాస్తే ఇక చట్టపరంగా కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది హైకోర్టు హెచ్చరించింది. ఇప్పుడు ఈ తీర్పు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. కేరళలో చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు కోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. అయితే దీనిపై భిన్న వాదనలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. మరి రాబోయే రోజుల్లో కేరళ కోర్టు ఇచ్చిన ఈ తీర్పుపై ఎలాంటి చర్చ జరుగుతుందనేది చూడాలి. ముబీన్ రుయాఫ్ కి దర్శకుడుగా ఇదే మొదటి సినిమా. లవ్ డ్రామా తో తెరకెక్కుతున్న ఆరోమాలింటే అద్యతే ప్రాణా యామం మూవీకి ఎలాంటి నెగటివ్ రివ్యూలు ఫిల్మ్ క్రిటిక్స్ నుంచి రాకుండా ముందస్తుగా ఇలా కేరళ కోర్టులో తన సినిమాకు రక్షణ కల్పించాలని పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన కేరళ హైకోర్టు బెంచ్ తాజాగా కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రివ్యూలు రాసే వారిపై ఉండే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేసింది.



## రీమేక్‌ల పై వేడెక్కిస్తున్న రవితేజ



మాస్ మహారాజా రవితేజ నటించిన తెలుగు బ్లాక్బస్టర్లు బాలీవుడ్లో రీమేకై అక్కడా విజయం సాధించాయి. హిందీ సినిమా తారలకు కూడా భారీ హిట్లను అందించాయి. కానీ ఇప్పుడు ఈ ట్రెండ్ను ఆపడానికి సమయం ఆసన్నమైంది. ప్రేక్షకులు 'ఒరిజినల్ భాషల్లో' వచ్చిన సినిమాలను ఎలాగైనా ఓటీటీలు యూట్యూబుల్లో చూస్తున్నారు కాబట్టి ఈరోజుల్లో రీమేక్ చేయడం అర్థంపర్థంలేనిదని రవితేజ భావిస్తున్నాడు. రాజమౌళి దర్శకత్వం వహించిన 'విక్రమార్కుడు' హిందీలో అక్షయ్ కుమార్ కథానాయకుడిగా "రౌడీ రాథోడ్ పేరుతో రీమేక్ అయింది. మరో రవితేజ బ్లాక్ బస్టర్ 'కిక్' అదే పేరుతో హిందీలో రీమేక్ అయింది. సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ కి ఈ చిత్రం బిగ్ బ్లాక్ బస్టర్. కానీ మహమ్మారి తర్వాత ముఖ్యంగా పాన్-ఇండియా చిత్రాల ట్రెండ్ లో రీమేక్లు చేయడం అనవసరమని రవితేజ అభిప్రాయపడ్డారు. "ఈరోజు రీమేక్లు అనవసరం. దానిలో అర్థం లేదు. ఈరోజు అన్ని భాషల సినిమాలు చూస్తున్నాం. నేడు ప్రతి సినిమా ఐదు భాషల్లో విడుదలవుతోంది. పాత, 70ల నాటి చిత్రాలను మాత్రమే రీమేక్ చేయవచ్చు. ఈ రోజు రోహిత్ శెట్టి – కరణ్ జోహార్ వంటి దర్శకులు ప్రేక్షకులకు నాస్టాల్జిక్ ట్రీట్ ఇస్తారు..." అని అన్నారు. రవితేజ ప్రస్తుతం తన తదుపరి భారీ చిత్రం 'టైగర్ నాగేశ్వరరావు' విడుదల ప్రమోషన్స్ కు సిద్ధమవుతున్నాడు. తెలుగు పీరియడ్ యాక్షన్ థ్రిల్లర్కి వంశీ రచనతో పాటు దర్శకత్వం వహించారు. అభిషేక్ అగర్వాల్ నిర్మించారు. అక్టోబర్ 20న భారీగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. రవితేజ ప్రముఖ జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. మంచి యాక్షన్ చిత్రం ఎప్పటికీ బాగా ఆడుతుందని నమ్మకం వ్యక్తం చేసారు. ప్రజలు యాక్షన్ చిత్రాలను ఇష్టపడతారు. ఈ సంవత్సరం ఉదాహరణగా పఠాన్, గదర్ 2, జవాన్, అన్ని పెద్ద యాక్షన్ చిత్రాలను పరిశీలించాలి. భారతదేశంలోని ప్రజలు యాక్షన్ చిత్రాలను ఇష్టపడతారు. నేను తప్పు చేయకపోతే 88 శాతం యాక్షన్ చిత్రాలను ఇష్టపడతాను. యాక్షన్ చిత్రాలకు ప్రేక్షకులు ఉంటారు" అని అన్నాడు.

(బిగ్‌బాస్ షో... అప్‌డేట్స్)

# ఆటగాళ్లు వర్సెస్ పోటుగాళ్లు

**బిగ్ బాస్ సీజన్ 7 లో లాస్ట్ సండే ఐదుగురు కొత్త కంటెస్టెంట్స్ హౌస్ లోకి వెళ్లడం ఆట రసవత్తరంగా మారింది. ఈ సీజన్ ని ఎంతో ప్రెస్టీజియస్ గా తీసుకున్న బిగ్ బాస్ టీం ఉల్టా పుల్టా అంటూ కొత్త ఆలోచనలతో ముందుకొస్తున్నారు. ఈ క్రమంలో బిగ్ బాస్ సీజన్ 7 2. అంటూ ఈ సండే నుంచి మరింత క్రేజీగా మారింది. కొత్తగా వచ్చిన ఐదుగురు ఆల్రెడీ హౌస్ లో ఉన్న ఎనిమిది మంది కలిసి హౌస్ లో ఇప్పుడు 13 మంది కంటెస్టెంట్స్ ఉన్నారు. ఆల్రెడీ గౌతం కృష్ణ సీక్రెట్ రూం లో ఉన్నారు కాబట్టి అతను ఈరోజు ఎపిసోడ్ లో హౌస్ లోకి వచ్చేస్తున్నాడు. సో మొత్తం 14 మంది కంటెస్టెంట్స్ తో ఆరో వారం నుంచి బిగ్ బాస్ సీజన్ కొనసాగుతుంది.**

ఇక వీరిలో కొత్త హౌస్ మెట్స్ ని పోటుగాళ్లుగా.. పాత కంటెస్టెంట్స్ ని ఆటగాళ్లుగా డివైడ్ చేశాడు బిగ్ బాస్. ఈ క్రమంలో మండే నామినేషన్స్ ప్రక్రియ కూడా మొదలైంది. ఆల్రెడీ ఐదు వారాల ఆట చూసిన కొత్త కంటెస్టెంట్స్ వారి ఆలోచనలో హౌస్ నుంచి ఎవరు బయటకు వెళ్లాలో ఎంపిక చేసుకున్నారు. అయితే మండే రోజు నామినేషన్స్ ప్రక్రియ పూర్తి కాలేదు. ఈరోజు కూడా అది కొనసాగుతుంది. పోటుగాళ్ల నుంచి నయని పావని, అశ్విని ఇప్పటివరకు నామినేట్ అయ్యారు. ఆటగాళ్ల నుంచి అమర్, యావర్, సందీప్, శోభా శెట్టి, తేజ నామినేట్ అయ్యారు. వీరిలో ఈవారం ఎవరు హౌస్ నుంచి బయటకు వెళ్తారు అన్నది తెలియాల్సి ఉంది. కొత్తగా వచ్చిన కంటెస్టెంట్స్ ఆటని చూసి వచ్చారు కాబట్టి వారికి అది అడ్వాంటేజ్ అని చెప్పొచ్చు. 14 మంది హౌస్ మెట్స్ ఉన్న బిగ్ బాస్ సీజన్ 7 లో రాబోయే రోజుల్లో ఆట మరింత క్రేజీగా ఉండబోతుందని అర్థమవుతుంది. ఈ సీజన్ ని ఎలాగైనా హిట్ చేయాలనే ఆలోచనతో బిగ్ బాస్ టీం సరికొత్త టాస్క్ లతో హౌస్ మెట్స్ తో ఒక ఆట ఆడుకుంటుంది. సీజన్ 6 తో పోల్చితే సీజన్ 7 అన్ని విధాలుగా మంచి కంటెంట్, టాస్క్ లతో ఆడియన్స్‌ని అలరిస్తుందని చెప్పొచ్చు. సీజన్ 7 హోస్టింగ్ విషయంలో కూడా నాగార్జున అదరగొట్టేస్తున్నారు.

## బిగ్‌బాస్ కంటెస్టెంట్‌గా ఎమ్మెల్యే

బిగ్ బాస్ సీజన్ 7 హడావిడి ఓ రేంజ్ లో ఉంది. ఐదు వారాల బిగ్ బాస్ తర్వాత సీజన్ 7 లో 2.0 అంటూ మరో ఐదుగురిని హౌస్ లోకి పంపించారు. ఆదివారం జరిగిన ఈ స్పెషల్ ఎపిసోడ్ స్టార్ మా కి మంచి రేటింగ్ తెచ్చింది. ఓ పక్క ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా మ్యాచ్ జరుగుతుండగా బిగ్ బాస్ సీజన్ 7 2.ఓ ని కూడా ప్రేక్షకులు ఎంజాయ్ చేశారు. ఆదివారం ఎపిసోడ్ లో చిన్నా ప్రమోషన్స్ కోసం సిద్ధార్థ్ హౌస్ లోకి వెళ్లాడు. ఆ తర్వాత టైగర్ నాగేశ్వర రావు కోసం రవితేజ తన సినిమా హీరోయిన్స్ తో బిగ్ బాస్ స్టేజ్ మీద అలరించారు. ఇదిలా ఉంటే తెలుగు బిగ్ బాస్ సీజన్ 7 లాస్ట్ మంత్ మొదలవగా దీనితో పాటు లేటెస్ట్ గా తమిళ, కన్నడ భాషల్లో కూడా బిగ్ బాస్ మొదలైంది. బిగ్ బాస్ తమిళం సీజన్ 7 లాస్ట్ వీక్ మొదలైంది. లాస్ట్ సండే భారీ ఈవెంట్ గా బిగ్ బాస్ సీజన్ 7 మొదలైంది. ఎప్పటిలానే లోక నాయకుడు కమల్ హాసన్ ఈ సీజన్ ని హోస్ట్ చేస్తున్నారు. ఇక నిన్న సండే బిగ్ బాస్ కన్నడ మొదలైంది. ఆల్రెడీ అక్కడ 8 సక్సెస్ ఫుల్ సీజన్లు పూర్తి చేసుకోగా లేటెస్ట్ గా బిగ్ బాస్ కన్నడ సీజన్ 9 మొదలైంది. కన్నడ బిగ్ బాస్ ను అక్కడ స్టార్ హీరో సుదీప్ హోస్ట్ చేస్తున్నారు. బిగ్ బాస్ సీజన్ 9 కన్నడ సండే గ్రాండ్ గా మొదలైందిక్. అయితే హోస్ట్ కంటెస్టెంట్స్ అందరినీ స్టేజ్ మీదకు ఆహ్వానించి హౌస్ లోకి పంపించారు. కన్నడ బిగ్ బాస్ లో ప్రజానేత కర్ణాటక ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్ కూడా బిగ్ బాస్ హౌస్ లోకి వచ్చారు. ఒక ప్రజాప్రతినిధి అయ్యుండి ప్రజల సమస్యల కోసం పోరాడకుండా ఇలా బిగ్ బాస్ హౌస్ కి వెళ్లడమేనని బీజేపీ నేతలు ప్రదీప్ ఈశ్వర్ ని విమర్శిస్తున్నారు. ప్రదీప్ ఈశ్వర్ మాత్రమే కాదు కన్నడ బిగ్ బాస్ లో 777 చార్లీ సినిమాలో నటించిన డాగ్ కూడా ఒక కంటెస్టెంట్ గా వెళ్లినట్టు తెలుస్తుంది. మొత్తానికి బిగ్ బాస్ కన్నడ సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని చెప్పొచ్చు.





## ఇంటికి వెళ్లిపోతానన్న హాట్ బ్యూటీ

ఇంట్లో కూర్చొని టీవీలో బిగ్ బాస్ చూసే వారంతా జడ్జిమెంట్లు ఇచ్చి పారేస్తుంటారు. హౌస్ లోకి వెళ్లి.. అక్కడున్నోళ్లను తట్టుకోవటం ఒక ఎత్తు అయితే.. బయట ఉన్న కోట్లాది మంది ప్రేక్షకుల మనసుల్ని దోచేయటం అంత తేలికైన విషయం కాదు. బిగ్ బాస్ సీజన్ 7లో ఉల్టా పల్టా పేరుతో జరుగుతున్న పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. బిగ్ బాస్ సీజన్ లో ఇప్పటివరకు ఎప్పుడూ లేని రీతిలో.. ఒకేసారి ఐదుగురు కంటెస్టెంట్లను వైల్డ్ కార్డు ఎంట్రీ ఇచ్చింది లేదు. అలా వచ్చిన వారిలో ఒక బ్యూటీకి రెండో రోజే దిమ్మ తిరిగిపోవటమే కాదు.. నేనెల్లిపోతా.. ఇంటికి వెళ్లిపోతానంటూ కన్నీళ్ల ట్యాంక్ ట్యాప్ ఓపెన్ చేయటమే కాదు.. తనను బయటకు పంపేయా లని కోరుకోవటం షాకింగ్ గా మారింది. ఇంతకూ ఆ బ్యూటీ ఎవరో కాదు.. అశ్విని. ఆదివారం ఎపిసోడ్ లో వైల్డ్ కార్డు ఎంట్రీతో హౌస్ లోకి పంపటం.. వారికి సంబంధించిన వీడియోలు.. వారి ఇంటర్వ్యూలతో నింపేయగా.. సోమవారం ఎపిసోడ్ వారంతా నిద్ర లేవటంతో మొదలు కావటం.. పొద్దుపొద్దున్నే ఫిట్టింగ్ పెట్టేశాడు బిగ్ బాస్. అప్పటివరకు ఇంట్లో ఉన్నోళ్లు ఆటగాళ్లు అని.. కొత్తగా హౌస్ లోకి వచ్చినోళ్లు పోటుగాళ్లు అని చెప్పటమే కాదు.. వారికి ఎలిమినేషన్ చేసే అవకాశం ఇచ్చారు. ఒక్కొక్కరు ఇద్దరిని ఎలిమినేషన్ చేయొచ్చని చెప్పి.. వారి చేత ఎలిమినేషన్ల కార్యక్రమాన్ని పెట్టేశాడు.



# ఓటీటీ దెబ్బ మామూలుగా లేదుగా

**ప్రముఖ నిర్మాత సునీల్ నారంగ్ ఓటీటీ విషయంలో యూటర్న్ తీసుకున్నారా? తన ఆలోచన పంథాను మార్చుకున్నారా? అంటే అవుననే అనిపిస్తోంది. 2021లో థియేటర్లలో రిలీజైన తన లవ్ స్టోరీ సినిమాకు పోటీగా ఓటీటీలో టక్ జగదీశ్ చిత్రం రిలీజ్ అవుతుంటే పెద్ద గొడవే చేశారు. సేవ్ థియేటర్స్ అంటూ నిర్మాతలకు, ఆడియెన్స్‌కు పెద్ద రిక్వెస్ట్ కూడా చేశారు. కానీ ఇప్పుడా మాటలను ఆయన గాలికొదేశారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.**




సునీల్ నారంగ నిర్మించిన లేటెస్ట్ మూవీ సుధీర్ బాబు మామా మశ్చీంద్ర.. తాజాగా రిలీజై భారీ డిజాస్టర్ టాక్ను అందుకుంది. అయితే ఈ చిత్రం రిలీజైన మూడు రోజులు కూడా కాలేదు.. అప్పుడే ఓటీటీ రిలీజ్ డేట్ను ఖరారు చేసుకుంది. అమెజాన్ ప్రైమ్లో అక్టోబర్ 20 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు తెలిసింది. అంటే థియేట్రికల్ రిలీజైన రెండు వారాల్లోనే సినిమా ఓటీటీలోకి దర్శనమివ్వనుంది. రఫ్ఫాడించిన రాయ్ లక్ష్మి దీంతో ప్రస్తుతం ఈ సినిమాను థియేటర్లలో చూడాలనుకున్న కొద్ది మంది కూడా.. ఇంకా రెండు వారాలే కదా అని థియేటర్లలో చూడటం మానేస్తారు. టికెట్లు కొనడానికి ఇష్టపడరు. అప్పుడు సునీల్ నారంగ్ సేప్ థియేటర్స్ మోటో ఏమైనట్టు? ఓటీటీ రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్ చేసి స్వయంగా తన చేతితోనే నారంగ్ థియేటర్ బిజినెస్ను నాశనం చేసినట్టు కదా? అన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఆయన కేవలం ఫిల్మ్ ఛాంబర్ ప్రెసిడెంట్గా మాత్రమే కాదు ఎన్నో దశాబ్దాల నుంచి థియేటర్ బిజినెస్లో కూడా తనదైన ముద్ర వేశారు. ఎలాగో ఇప్పుడు.. కరోనా వల్ల నాశనమైన థియేటర్ వ్యవస్థ మళ్లీ మునపటి కళను సంతరించుకుంది. మరి ఇలాంటి సమయంలో నారంగ్ ఎందుకు ఓటీటీ వైపు చూపుతున్నారు? తన మామా మశ్చీంద్ర సినిమా రిలీజై ఫస్ట్ వీకెండ్ను కూడా పూర్తి చేసుకోలేదు. మరి అంత త్వరగా ఎందుకు ఓటీటీలో వదు లుతున్నారు? అన్న ప్రశ్నలు ఎదురౌతున్నాయి. చూడాలి మరి ఈ ప్రశ్నలకు నారంగ్.. తనని తాను సమర్థించు కుంటారో లేదా ఎలాంటి సమాధానం చెబుతారో.







## టాలీవుడ్‌కి టెన్షన్ తీరింది

దేశ రాజకీయాల్లో అత్యంత కీలకమైన తెలంగాణ ఎన్నికల నగారా మోగింది. నవంబర్ 30న పోలింగ్ మొదలై.. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు ప్రక్రియతో ముగుస్తుంది. దీంతో ఇక రాష్ట్రంలో అభ్యర్థుల ప్రచారాలు, ఆర్భాటాలు, టికెట్ల పంపకాలు, సభలు, ఊరేగింపులు విపరీతమైన సందడి నెలకొననుంది. అయితే ఎన్నికల కమిషన్ ఈ డేట్లను అనౌన్స్ చేశాక.. టాలీవుడ్ దర్శకనిర్మాతలకు ఓ టెన్షన్ తీరిపోయింది. ఎందుకంటే ఇప్పటివరకు డిసెంబర్ మొదటి వారంలో రావాలనుకున్న సినిమాలు.. ఈ ఎన్నికల తేదీ పక్కాగా తెలీక.. ఎప్పుడు రావాలో అని కాస్త సందిగ్ధంలో పడ్డారు. కానీ ఇప్పుడదీ తీరిపోయింది. నవంబర్ రెండో వారంలో టైగర్ 3, మూడో వారంలో ఆనంద్ దేవరకొండ గంగం గణేశా, మంగళరవారం, స్పార్క్ , నవంబర్ 24న కల్యాణ్ రామ్ డెవిల్ రిలీజయ్యాక చెప్పుకోదగ్గ సినిమాలేవీ లేవు. టిల్లు స్క్వేర్ అనుకున్నారు కానీ అది వచ్చేలా లేదు. ఇక అప్పటికే ఆ సమయంలో ఎన్నికల హడావుడి ఉంటుంది కాబట్టి.. అప్పుడు సినిమాలేమీ రాకపోవచ్చు.




డిసెంబర్ 1 యానిమల్ మాత్రమే రాబోతుంది. ఆ సినిమాకు పెద్దగా ఎఫెక్ట్ పడదు. అప్పటికే పోలింగ్ అయిపోతుంది. ఇక మూడో తేదీ మాత్రం కౌంటింగ్ కాబట్టి.. అప్పుడు కాస్త వసూళ్లకు కాస్త ఎఫెక్ట్ ఉంటుంది. ఎన్నికల రిజల్ట్ వచ్చిన తర్వాత.. కొత్త సినిమాల సందడి మొదలు కానుంది. డిసెంబర్ 8న నితిన్ ఎక్స్ట్రా ఆర్డీనరీ థియేటర్లలో రిలీజ్ కానున్నట్లు ప్రకటన వచ్చేసింది. వెంకటేశ్ సైంధవ్, నాని హాయ్ నాన్న కూడా డిసెంబర్ తొలి వారం అన్నారు కానీ అవి వచ్చేలా లేవు. సైంధవ్ జనవరికి పోస్ట్ పోన్ అంటున్నారు. హాయ్ నాన్నపై క్లారిటీ లేదు. వచ్చే ఏడాది ఫిబ్రవరి అంటున్నారు. అయితే ఎక్స్ట్రా ఆర్డీనరీకి పోటీకి విశ్వక్ సేన గ్యాంగ్స్ ఆఫ్స గోదావరి వచ్చే అవకాశముందని ఫిల్మ్ వర్గాలు టాక్. ఇంకా అఫీషియల్గా అనౌన్స్ చేయలేదు. ఇక డిసెంబర్ 22 నుంచి సలార్ హడావుడి మొదలవుతుంది. టికెట్ రేట్లు, అదనపు షోల పర్మిషన్లన్నీ కొత్త ప్రభుత్వమే చూసుకుంటుంది. ఇక సంక్రాంతి నాటికి అంతా నార్మలైపోతుంది. సో కూల్గా ఉండొచ్చు.

## అన్నీ వైపుల గండాలే!

ఈ ఏడాది డిసెంబర్ 22న సలార్ రిలీజ్కు రెడీ అవ్వడంతో ఇతర సినిమాల విడుదల తేదీల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. క్రిస్మస్ రేస్ నుంచి వెంకటేశ్ సైంధవ్, నాని హాయ్ నాన్న, నితిన్ ఎక్స్ ట్రా ఆర్డీనరీ సినిమాలు తప్పుకున్నాయి. అయితే వీటిలో సైంధవ్ ఒకటే సంక్రాంతికి వెళ్లింది. మిగతా చిత్రాలు డిసెంబర్ తొలి వారానికి ప్రీపోన్ అయ్యాయి. హాయ్ నాన్న డిసెంబర్ 7న రిలీజ్ కానుంది. త్వరలోనే అఫీషియల్ అనౌన్స్ మెంట్ రానుంది. వరుణ్ తేజ్ ఆపరేషన్ వాలైంటైన్ ఇప్పటికే ఇదే విడుదల తేదీని(డిసెంబర్ 8) కన్ఫామ్ చేసుకుంది. అలాగే విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ గోదావరి(అఫీషియల్ అనౌన్స్ మెంట్ రానుంది), నితిన్ ఎక్స్ట్రా ఆర్డీనరి కూడా డిసెంబర్ 8నే రానున్నాయి.అయితే ఈ నాలుగు సినిమలు డిసెంబర్ 7, 8 తేదీల్లో రావడం కాస్త చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే ఈ సినిమాలకు వారం రోజుల ముందు అంటే డిసెంబర్ 1వ తేదీన భారీ వైల్డ్ యాక్షన్ ఎంటర్ టైనర్ సినిమా యానిమల్ థియేటర్లలో రిలీజ్ కానుంది. అలాగే ఈ నాలుగు చిత్రాలకు ఓ పది రోజుల తర్వాత డంకీ, కెప్టెన్ మిల్లర్, సలార్ లాంటి భారీ బడ్జెట్ బడా సినిమాలు విడుదల కానున్నాయి. మరి ఇలాంటి టఫ్ అండ్ టైట్ షెడ్యూల్ మధ్య ఈ నాలుగు చిత్రాలను ఒకేసారి విడుదల చేయాలని నిర్ణయం తీసుకోవడం రిస్కీ అనే చెప్పాలి. ఒక వేళ పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా.. వసూళ్లను అందుకోవడానికి.. మేజర్ హాలీవుడ్ కూడా లేవు. మరి ఇలాంటి సమయంలో ఒకదానితో మరొకటి క్లాష్ అవ్వడం అంటే.. కలెక్షన్ప్లై ఎఫెక్ట్ చూపుతుంది. పైగా డిసెంబర్ 3న ఎలెక్షన్స్ కూడా పూర్తవుతాయి. దీనికి సంబంధించిన ప్రభావం కూడా మరో వారం రోజుల వరకు అయినా ఉంటుంది. అంతా ఈ హాడావుడిలోనే ఉంటారు. ఇది కూడా ఈ నాలుగు సినిమాల రిలీజ్కు కాస్త మైనస్ అవుతుందనే చెప్పాలి. 0

**డేట్ అనౌన్స్మెంట్ చేసి స్వయంగా తన చేతితోనే నారంగ్ థియేటర్ బిజినెస్ను నాశనం చేసినట్టు కదా? అన్న అభిప్రాయాలు వినిపిస్తు న్నాయి. ఆయన కేవలం ఫిల్మ్ ఛాంబర్ ప్రెసిడెంట్గా మాత్రమే కాదు ఎన్నో దశాబ్దాల నుంచి థియేటర్ బిజినెస్లో కూడా తనదైన ముద్ర వేశారు. ఎలాగో ఇప్పుడు.. కరోనా వల్ల నాశనమైన థియేటర్ వ్యవస్థ మళ్లీ మునపటి కళను సంతరించుకుంది. మరి ఇలాంటి సమయంలో నారంగ్ ఎందుకు ఓటీటీ వైపు చూపుతున్నారు? తన మామా మశ్చీంద్ర సినిమా రిలీజై ఫస్ట్ వీకెండ్ను కూడా పూర్తి చేసుకోలేదు.**

# హీరోలకు పోటీ ఇచ్చిన స్టార్ కమెడియన్






తెర పై తాను కనిపిస్తే చాలు జనానికి కితకితలు వుట్టేవి. తనదైన హాస్యంతో తెలుగువారిని విశేషంగా అలరించిన రాజిబాబు రెండు దశాబ్దాలకు పైగా సినీ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన హాస్యనటుడు రాజి బాబు. ఆయన నటించిన 20ఏళ్ళలో 500 సినిమాల్లో కిని పించడం ద్వారా సరికొత్త రికార్డు ఆయన సృష్టించారు. అందుకుగాను ఆయనకు పధ్నాలుగు ఫిలింఫేర్ అవార్డులు వరుసగా 13 సంవత్సరాలు అందుకున్న ఘనత ఆయనకే దక్కింది. అప్పట్లో రాజిబాబు తప్పించి మరొక కమెడియన్ని అంగీకరించని కాలం అప్పటిది 1970,80. 1920లో అప్పలరాజుగా తూర్పుగోదావరి జిల్లాలో ఓ మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన ఆయన చిన్నప్పటి నుండి హాస్యబాటే మండపేట స్కూల్లో చదువు సాగిస్తున్న రోజుల్లో బుర్రకథ, హరికథలతో నవ్వులు పండించడం ప్రారంభించారు. తెలుగు పండిట్గా పనిచేసిన రోజుల్లో స్థాయి పెంచారు.

ఆ తర్వాత విజయవాడలో మెడికల్ రిప్రజంటేటివ్గా మందులు అమ్మినప్పటికీ అసలు ఆనందం మాత్రం నవ్వుల్లోనే ఉందని గ్రహించి ఉచితంగా నవ్వులు పండించడం ప్రారంభించారు. స్టేజ్ మీద పూయిస్తున్న నవ్వుల పువ్వులను వెండితెర మీద విస్తరించవని ఆహ్వానం అందుకుని మద్రాస్ చేరిన ప్రారంభ దినాలలో అవకాశాలు రాక. ఆకలి కడుపు నింపుకోవడానికి ట్యూషన్స్ చెప్పుకుంటూ బ్రతికారు రాజబాబు. ఐదు రూపాయలు సహాయం కోసం గంటల తరబడి టి నగర్లో నిలబడిన రోజులు ముందు నుంచే లక్షల రూపాయల ఖరీదైన కార్లలో తిరుగుతూ ఆ విషయాలను గుర్తు చేసుకుంటూ కన్నీరు పెట్టుకున్న మనస్కుడు రాజాబాబు. తనలాగా కష్టాలు పడుతున్న చాలా మందిని ఆదుకున్న మహానుభావుడు. ఆకలి అన్నవారికి జేబులో ఉన్నది అలా తీసిఇచ్చేవారు.

తన సొంత డబ్బులతోనే 52 మందిని చదివించి గ్రాడ్యువేట్స్ని చేశారు. 72 మందికి తన సొంత ఖర్చులతో



పెళ్ళిళ్ళు చేసిన ఘనత కూడా ఆయనకే దక్కుతుంది. రాజమండ్రిలో ఓ కాలనీని అలాగే ఓ కాలేజ్ని తన పేరుతో నిర్మించిన మహానటుడు. నాటి టాప్ హీరోలతో సమానంగా రెమ్యూనరేషన్ తీసుకున్న కమెడియన్ అని చెప్పాలి. హీరోల డేట్స్ తీసుకునే ముందు రాజబాబు డేట్స్ ఉన్నాయా లేదా అని కన్ఫర్మ్ చేసుకున్న రోజులు కూడా ఉన్నాయి.

### వుట్టు పూర్వోత్తరాలు

అక్టోబరు 20, 1935 తేదీన పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం లో వుట్టిన రాజబాబు పూర్తి పేరు వుణ్యమూర్తుల అప్పలరాజు. తల్లిదండ్రులు శ్రీ వుణ్యమూర్తుల ఉమామహేశ్వర రావు , శ్రీమతి రవణమ్మ. నిడదవోలు లోని పాఠశాల చదువు చదువుతూనే బుర్రకథ నేర్చుకోవడానికి శ్రీ అచ్యుత రామయ్య గారి దగ్గర చేరాడు. ఇంటర్మీడియట్ పూర్తయిన తరువాత ఉపాధ్యాయ శిక్షణ కోర్సు ముగించి తెలుగు ఉపాధ్యాయుడుగా కొద్దికాలం పనిచేశాడు. ఉపాధ్యాయునిగా పనిచేసేటప్పుడే నాటకాలలో పాలుపంచుకొనే వాడు. రాజబాబు డిసెంబరు 5, 1965 తేదీన లక్ష్మీ అమ్ములు ను వివాహమాడాడు. వారికి నాగేంద్రబాబు, మహేశ్ బాబు అనే ఇద్దరు బిడ్డలు వుట్టారు.

### సినీ జీవితం

### మొదటి రోజులు

ఒక సారి నాటకంలో రాజబాబును చూసిన గరికపాటి రాజారావు (పుట్టిల్లు సినిమా దర్శకుడు) సినిమాలలో చేరమని ఉత్సాహపరిచాడు. దాంతో చెప్పాపెట్టకుండా ఫిబ్రవరి 7, 1960 రోజున మద్రాసు చేరుకొన్నాడు. పూట గడవడానికి హాస్యనటుడు అడ్డాల నారాయణరావు పిల్లలకు ప్రైవేటు చెప్పేవాడు. కొన్నాళ్ళ తరువాత అడ్డాల నారాయణరావు రాజబాబుకి సమాజం సినిమాలో అవకాశం కల్పించాడు. మొదటి సినిమా తరువాత తండ్రులు- కొడుకులు, కులగోత్రాలు, స్వర్ణగౌరి, మంచి మనిషి మొదలగు చిత్రాలలో అవకాశాలు వచ్చాయి. స్వర్ణగౌరి చిత్రానికి గాను 350 రూపాయలు మొట్టమొదటి పారితోషికంగా స్వీకరించాడు. మొదటి చిత్రం విడుదల తరువాత వచ్చిన చిన్న చిన్న పాత్రలలో నటిస్తూనే కుక్కపిల్ల దొరికిందా, నాలుగిళ్ళ చావిడి, అల్లూరి సీతారామరాజు మొదలగు నాటకాలు వేశాడు.

### పేరు తెచ్చిన సినిమాలు

జగపతి ఫిలింస్ వి.బి.రాజేంద్రప్రసాద్ చిత్రంఅంతస్తులు చ్రిత్రంలో నటించినందుకుగాను మొట్టమొదటి సారిగా పెద్దమొత్తం 1300 రూపాయల్ని పారితోషికంగా పొందాడు. తరువాత వెనక్కు తిరిగి చూసుకోవలసిన అవసరం లేకుండా వరుసగా నిర్మాణ సంస్థలు నిర్మించిన ఎన్నో చిత్రాలలో నటించాడు. ఆ సమయంలో ఆకాశరామన్న, సతీ శబరి, ప్రచండ భైరవి, సత్యహరిశ్చంద్ర, సంగీత లక్ష్మి, పరమానందయ్య శిష్యుల కథ, ఉమ్మడి కుటుంబం, విచిత్ర కుటుంబం లాంటి చిత్రాలలో నటించాడు. రాజబాబుకు జంటగా లీలా రాణి, మీనా కుమారి, ప్రసన్న రాణి, గీతాంజలి లాంటి వారు నటించినా, ప్రేక్షకాదరణ పొందిన జోడీ మాత్రం రమాప్రభ అని చెప్పాలి. ఇద్దరు అమ్మాయిలు, ప్రేమనగర్, ఇల్లు ఇల్లాలు, పల్లెటూరి బావ, సెక్రెటరి, జీవన జ్యోతి, కార్తీక దీపం, అడవి రాముడు, సోగ్గాడు లాంటి చిత్రాలు రాజబాబు-రమాప్రభ జోడీకి మంచి హాస్య జంటగా పేరు తెచ్చాయి.

### ఇతర పాత్రలు

## నవ్వు నవ్వించు నవ్వును నలుగురికి పంచు



పాతకాలంలో నటి నటీమణులలో చెప్పుకోదగ్గ హిట్ కాంబినేషన్ మన రమాప్రభ - రాజీబాబులదే. నలుపు తెలుపు చిత్రాల నుంచీ కాలానుగుణ మార్పుల్ని స్వాగతిస్తూ ముందుకు సాగుతున్న తెలుగు సినిమాతో పెరిగి పెద్దయిన నటులు రమాప్రభ, రాజీబాబు. నవ్వు... నవ్వించు... నవ్వులు నలుగురికి పంచు...అనే సిద్ధాంతాన్నే జీవితంగా మలచుకున్న హాస్య నటులు ఇద్దరు.

ఎవరికి తగ్గా నటనతో వాళ్ళు హాస్యాన్ని పండించేవారు. వీళ్ళు ఇద్దరి జంట ప్రేక్షకులకు కన్నుల పండగగా ఉంటుంది. రమాప్రభ, రాజబాబుది అద్భుతమైన సినీ కెమిస్ట్రీ. వీళ్లిద్దరూ కలిసి రెండు, మూడు వందలకు పైగా సినిమాలలో నటించారు. రాజబాబుతో ఎంతో ఆత్మీయబంధం ఉంది రమాప్రభకు. ఒరేయ్ అని రాజబాబుని పిలిచేవారు రమాప్రభ. క్యారెక్టర్ ఆర్టిస్టా, కమెడియన్గా పాత్రలు చేయడం వలనే ఇంత కాలం ఇండస్ట్రీలో కంటిన్యూ అవగలుగుతున్నానని కూడా రమాప్రభ అంటుంటారు.

తెలుగు సినిమా పరిశ్రమకు చెందిన గొప్ప నటీమణుల్లో ఒకరు రమాప్రభ. సినిమాల్లోకి రాకముందు రమాప్రభ నాటకాలలో నటించారు. నటన అంటే రమాప్రభకు ఎంతో ఇష్టం. ఎంత పెద్ద డైలాగు చెప్పినా రమాప్రభ ఎంతో సులభంగా చెప్పేవారు. రమాప్రభ షూటింగ్ టైంలో తోటి నటీనటులతో సరదాగా ఉండేవారు. సరదాగా, జాలీగా అందరితో స్నేహపూర్వకంగా మాట్లాడడం రమాప్రభకు అలవాటు.

అలాగే రాజీబాబు కూడా పాతకాలంలో ఉన్న హీరోలందరితో నటించారు. రాజీబాబు నవ్వుకే ఫిదా అవుతారు అందరు. ముఖంలో పండించే హాస్య భావాలు చూస్తే చాలు అందరికి నవ్వు వచేస్తుంది. వీళ్ళ ఇద్దరి పాత కాలంలో చెప్పుకోదగ్గ జంట. మంచివాడు, బొమ్మరిల్లు, ఇల్లు ఇల్లాలు, జీవన జ్యోతి ఇలా కొన్ని సినిమాల్లో నటించి హాస్యాన్ని పండించారు. ఇప్పటికి, ఎప్పటికి వీరిరువురు కాంబినేషన్ సుపర్ డూపర్ హిట్.

రాజబాబు తాతా మనవడు, పిచ్చోడి పెళ్ళి, తిరుపతి, ఎవరికి వారే యమునా తీరే, మనిషి రోడ్డున పడ్డాడు లాంటి సినిమాలలో హీరోగా నటించారు. ఈ సినిమాలలో ఎవరికి వారే యమునా తీరే, మనిషి రోడ్డున పడ్డాడు సినిమాలను స్వయంగా బాబ్ బాబ్ ప్రొడక్షన్స్ అన్న నిర్మాణ సంస్థ పేరుతో నిర్మించారు.

### స్వభావం

సినిమాలో ప్రేక్షకులను తన అద్భుత నటనతో కడుపుబ్బ నవ్వించిన రాజబాబు నిజజీవితంలో గొప్ప తాత్విక ఆలోచనలు గలవాడు. ప్రతి ఒక్క సంవత్సరం తన వుట్టినరోజు సందర్భంగా పాతతరం నటుల్ని, నటీమణుల్ని సత్కరించే వాడు. ప్రత్యేకంగా హాస్యంలో తనకు స్ఫూర్తిని ఇచ్చిన బాలకృష్ణను సత్కరించాడు. రాజబాబుచే సత్కారం పొందిన వారిలో ఇంకా డా.శివరామకృష్ణయ్య, సూర్యకాంతం, సావిత్రి, రేలంగి మొదలగు ప్రముఖులు ఉన్నారు. ఎన్నో సంస్థలకు ఎన్నెన్నో విరాళాలిచ్చిన దాత రాజబాబు. రాజమండ్రిలో చెత్తా చెదారం శుభ్రపరిచే వాళ్ళకు అదే ఊరిలో దానవాయిపేటలో భూమి ఇచ్చాడు. అంతే కాక కోరుకొండలో జూనియర్ కాలేజీ కట్టించాడు. దాని పేరుకూడా ఆయన పేరు మీదే రాజబాబు జూనియర్ కళాశాలగా ఉంది.

### సత్కారాలు

వరుసగా ఏడు సార్లు ఫిలింఫేర్ అవార్డు పొందిన మొట్టమొదటి హాస్యనటుడు రాజబాబు. ఆయన జీవితంలో మొత్తం తొమ్మిది ఫిలింమ్ ఫేర్ అవార్డులు, మూడు నంది బహుమతులు, , ఎన్నెన్నో అవార్డులు రివార్డులూ పొందాడు. చెన్నై ఆంధ్రా క్లబ్బు వారు వరుసగా ఐదు సంవత్సరాలు రోలింగ్ షీల్డుని ప్రధానం చేసారు. అంతే కాక శతాబ్దపు హాస్య నటుడిగా అవార్డు పొందాడు.

### మరణం

రాజబాబుకు ఘంటసాల పాటలంటే ఎంతో ఇష్టం. మహా శివరాత్రి రోజు, ఘంటసాల వర్ధంతి అయిన ఫిబ్రవరి 11 రోజున మొత్తం ఘంటసాల పాటలు వింటూనే ఉన్నారు. అదే రోజు రాత్ర గొంతులో ఏదో ఇబ్బంది వచ్చి హైదరాబాదు లోని థెరెసా ఆసుపత్రిలో చేరాడు. ఆ ఆసుపత్రి లోనే ఫిబ్రవరి 14, 1983 రోజున తెలుగు సినీ అభిమానుల్ని శోక సముద్రంలో ముంచి స్వర్గస్తుడయాడు. అనుక రించ డానికి అసాధ్యమైన ప్రత్యేకమైన శైలి రాజ బాబుది. ఆయన మరణంతో తెలుగు చిత్రసీమకు కలిగిన లోటు ఎప్పటికి తీర్చలేనిది.



# టైగర్‌నాగేశ్వరరావు వంటి బెస్ట్ ప్రాజెక్ట్‌తో పరిచయం అవ్వడం అదృష్టం

**ఈ వారం సూర్యచిత్ర కథానాయిక**

మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు వంశీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ల క్రేజీ కాంబినేషన్లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ టైగర్ నాగేశ్వరరావు. తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పణలో మయాంక్ సింఘానియా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్స్. గ్రిప్పింగ్ టీజర్, మ్యాసివ్ ట్రైలర్, చార్ట్‌బస్టర్ పాటలతో టైగర్ ఇప్పటికే నేషనల్ వైడ్ గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తుంది. అక్టోబర్ 20న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్గా విడుదల కానున్న నేపధ్యంలో ఈ చిత్రంలో హీరోయిన్ గా నటించిన నూపుర్ సనన్ విలేకరుల సమావేశంలో టైగర్ నాగేశ్వరరావు విశేషాలని పంచుకున్నారు.



**టైగర్ నాగేశ్వరరావులో మీ పాత్ర గురించి చెప్పండి ?**

టైగర్ నాగేశ్వరరావు లో నా పాత్ర పేరు సార. తను మార్వాడీ అమ్మాయి. తనది సోల్ ఫుల్ క్యారెక్టర్. తను ఎవరినైనా ప్రేమిస్తే వారి కోసం ఏదైనా చేసే అమ్మాయి. ఇది నా మొదటి సినిమా. నా పాత్ర కమర్షియల్ గా ఉంటూనే పెర్ఫార్మెన్స్ కూడా స్కోప్ ఉన్న రోల్ ఇది. మొదటి సినిమాకే ఇలాంటి ఛాలెంజింగ్ పాత్ర దొరకడం ఆనందంగా వుంది.

**ఈ సినిమాతో తెలుగు పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు.. ఈ సినిమా చేయడానికి మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు ఏమిటి ?**

మొదటిది.. మాస్ మహారాజా రవితేజ గారు. ఆయన సినిమాలో చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. రెండోది.. అభిషేక్ అగర్వాల్ ప్రొడక్షన్. ఇప్పటికే కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ2 లాంటి పాన్ ఇండియా విజయాలు ఇచ్చారు. ఇది నాకు మంచి లాంచింగ్ ప్రాజెక్ట్ అవుతుందని భావించాను. అలాగే దర్శకుడు వంశీ గారు. ఈ పాత్ర కోసం దాదాపు 200 మందిని ఆడిషన్స్ చేశారని తెలిసింది. ఈ పాత్రకు నేను యాప్ట్ గా వుంటానని ఆయన బిలీవ్ చేయడం నాకు చాలా నమ్మకాన్ని ఇచ్చింది.

**ఇది పీరియడ్ సినిమా కదా.. ఈ పాత్ర కోసం ఎలా ప్రిపేర్ అయ్యారు ?**

దర్శకుడు వంశీ గారు ఈ కథపై దాదాపు మూడేళ్ళు రీసెర్చ్ చేశారు. ఏ పాత్ర ఎలా ఉండాలో ఆయనకి చాలా క్లారిటీ వుంది. హీరోయిన్ హెయిర్ బ్యాండ్ ఎలా ఉండాలో కూడా క్లియర్ గా రాసుకున్నారు. ఆయన చెప్పినట్లుగా నటించాను.

**రవితేజ గారి సినిమాలు చూశారా ? ఆయనతో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

దాదాపు అన్నీ సినిమాలు చూశాను. రవితేజ గారు ఒరిజినల్ విక్రమ్ రాథోడ్. రవితేజ యాక్టింగ్ అమేజింగ్. ఆయన కామిక్ టైమింగ్ అద్భుతంగా వుంటుంది. మాస్ మహారాజా టైటిల్ రవితేజ గారికి యాప్ట్. ఆయనతో వర్క్ చేయడం చాలా ఆనందంగా వుంది. ఆయన హిందీ చాలా అద్భుతంగా వుంటుంది. షూటింగ్ లో చాలా సపోర్ట్ చేశారు. ఆయన వలన లాగ్వెంజ్ బారియర్ తొలిగిపోయింది.

**కృతిసనన్ నుంచి ఎలాంటి సలహాలు తీసుకున్నారు ?**

తన జర్నీ కూడా తెలుగు నుంచి ప్రారంభమైయింది. మా ఇద్దరి అభిరుచులు వేరుగా ఉంటాయి. తను నాకు ఇచ్చిన ఒకే ఒక సలహా.. "నువ్వు నీలా వుండు' అని చెప్పింది. నేను కూడా అదే ఫాలో అవుతాను.

**సౌత్ సినీ పరిశ్రమ ఎలా అనిపించింది ?**

సౌత్ ఇండస్ట్రీ చాలా ఆర్గనైజ్ గా వుంటుందని విన్నాను. ఈ సినిమాతో ప్రత్యక్షంగా చూశాను. చాలా గౌరవంగా మర్యాదగా చూసుకున్నారు. చాలా సపోర్ట్ చేశారు. అలాగే టెక్నికల్ గా చాలా స్ట్రాంగ్ వుంటారు ఇక్కడ. మధి గారు, జీవి ప్రకాష్ గారు బ్రిలియంట్ వర్క్ ఇచ్చారు.

**మీకు ఇష్టమైన హీరోయిన్స్ ఎవరు ?**

సాయి పల్లవి అంటే చాలా ఇష్టం. ఫిదా చూసి ఫిదా అయిపోయాను. అలాగే అనుష్క శెట్టి, కీర్తి సురేష్ అంటే కూడా ఇష్టం.





**టాలీవుడ్ లో ఇష్టమైన హీరోలు ?**

నాని గారు అంటే ఇష్టం. అలాగే రామ్ పోతినేని, విశ్వక్ సేన్ కూడా ఇష్టం.

**భవిష్యత్ లో ఎలాంటి పాత్రలు చేయాలని వుంది ?**

అన్ని రకాల పాత్రలు చేయాలని వుంది. అలాగే ఒక బలమైన ఫీమేల్ ఓరియంటెడ్ సినిమా చేయాలని వుంది. ప్రస్తుతం నవాజుద్దీన్ సిద్దికి తో ఓ సినిమా చేస్తున్నాను.

**ఆల్ ది బెస్ట్**

థాంక్స్


సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 13 అక్టోబర్ 2023




# అపజయమెరుగని డైరెక్టర్ ఎలా అయ్యాడు?

**కొంత మంది ట్రెండ్ సెట్ చేస్తారు..కానీ కొంత మంది మాత్రం ఆ ట్రెండ్ని ఫాలో అవుతుంటారు. అయితే కొంత మంది మాత్రమే ట్రెండ్తో పాటు చరిత్రని తిరగరాస్తూ సరికొత్త చరిత్రకు నాంది పలుకుతుంటారు. అలాంటి వారి జాబితా గురించి ప్రస్తావన వస్తే ఇండియన్ సినీ చరిత్రలో ముందుగా చెప్పుకునే పేరు ఎస్.ఎస్. రాజమౌళి. ఒక విధంగా చెప్పాలంటే జక్కన్న ఇండియన్ సినిమాకు దక్కిన గౌరవం. ఇండియన్ సినిమా గురించి చెప్పుకోవాల్సి వస్తే జక్కన్న తెరకెక్కించిన 'బాహుబలి'కి ముందు..బాహుబలి'కి తరువాత అని చెప్పుకోక తప్పదు. అంతగా తెలుగు సినిమాని అంతర్జాతీయ స్థాయిలో సగర్వంగా నిలబెట్టారు. సినిమాటిక్ జీనియస్గా పేరు తెచ్చుకుని యావత్ ప్రపంచం మొత్తం తెలుగు సినిమావైపు తలెత్తి చూసేలా చేశారు రాజమౌళి. స్కూల్ రికార్డుల్లో.. రాజమౌళి కర్ణాటకలోని రాయచూర్లో జన్మించారు.**

ఆయన అసలు పేరు కోడూరి శ్రీశైల శ్రీరాజమౌళి. కానీ ఆయన పేరు స్కూల్ రికార్డుల్లో మాత్రం మరోలా ఉండేది. అదే విజయ అప్పారావు. ఇది ఆయన తాతగారి పేరు. ఆ తరువాతే ఆయన పేరు ఎస్.ఎస్. రాజమౌళిగా మారింది. ఆయనకు మరో పేరు కూడా ఉన్న విషయం తెలిసిందే. అదే జక్కన్న. ఈ పేరు పెట్టింది నటుడు రాజీవ్ కనకాల. అప్పటి నుంచి అదే పేరు కంటిన్యూ అవుతూ వస్తోంది. జక్కన్న పుస్తకాల పురుగు. సినిమాలంటే అమితాసక్తని. తాను చదివిన కథలని, సినిమాలకు క్రియేటివిటీని జోడించి తనదైన పంథాలో అబ్బుర పరిచేలా చెప్పడంతో రాజమౌళి దిట్ట. అదే ఆయనను దర్శకుడిగా టాలీవుడ్లోకి ప్రవేశించేలా చేసింది. ఆ మాటలే జక్కన్నని మార్చేశాయి... ఇంటర్ పూర్తి చేశాక ఖాలీగా ఉంటున్న రాజమౌళిని ఒక రోజు ఆయన వదిన, కీరవాణి వైఫ్ జీవితంలో ఏం చేద్దాం అనుకుంటున్నావ్? అని అడిగారట. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పలేని రాజమౌళి ఆ క్షణం నుంచి జీవితాన్ని సీరియస్గా తీసుకోవడం మొదలు పెట్టారట. ప్రముఖ ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు, తండ్రి విజయేంద్ర ప్రసాద్ల వద్ద శిష్యుడిగా చేరి కొన్నాళ్లు పని చేశారు. దర్శకుడు, నిర్మాత గుణ్ణం గంగరాజు ఇంట్లో ఉంటున్న సమయంలో రాజమౌళికి దర్శకుడు చంద్రశేఖర్ ఏలేటితో పరిచయం ఏర్పడిందట. తరువాత ఇద్దరు కలిసి రాఘవేంద్రరావు వద్ద దర్శకత్వ శాఖలో చేరారు. రాజమౌళి తొలి సంపాదన రూ.5000. రాఘవేంద్రరావు టీడీపీ ప్రచారం కోసం ప్రకటనలు రూపొందిస్తున్న సమయంలో ఐడియా చెప్పినందుకు గానూ జక్కన్న రూ.5000 ఇచ్చారట. అదే జక్కన్న తొలి సంపాదన. మలుపు తిప్పిన సీరియస్ జక్కన్న టాలెంట్ని గమనించిన రాఘవేంద్రరావు ఆయనపై ఉన్న నమ్మకంతో 'శాంతి నివాసం' సీరియల్తో దర్శకుడిగా పరిచయం చేశారు. దీని కోసం రాజమౌళి రోజుకు 18 గంటలు ఏడాది పాటు పని చేశారట. ఈ సీరియల్ నిర్మాణ సమయంలో జక్కన్న తపనని గమనించిన ఆర్కా మేకర్స్ ఎప్పటికైనా భారీ సినిమాని తనతో చేయాలని అప్పుడే అనుకున్నారట. అదే 'బాహుబలి' కార్యరూపం దాల్చడానికి ప్రధాన కారణంగా నిలిచిందట. శాంతి నివాసం సీరియల్ తరువాత దర్శకుడిగా రాజమౌళి తెరకెక్కించిన సినిమా 'స్టూడెంట్ నెం. 1'. రాఘవేంద్రరావు పర్యవేక్షణ కారణంగా జక్కన్నకు క్రెడిట్ దక్కపోయినా ఆయనలో టాలెంట్ ఉందని ఇండస్ట్రీ గుర్తించింది. అక్కడి నుంచి జక్కన్న ఏ సినిమా చేసినా తన ఫ్యామిలీ మెంబర్స్ ఉండేలా ప్లాన్ చేసుకుంటూ తిరుగులేని విజయాలని తన ఖాతాలో వేసుకుంటూ అపజయమెరుగని దర్శకుడు అనిపించుకున్నారు. – నిర్మాత నాగవంశీ చెల్లి.. ఫస్ట్ మూవీతోనే సక్సెస్.. 'ఈగ'తో మొదలై... 'బాహుబలి'తో ఇండియన్సినిమా రూపు రేఖలు మార్చిన




జక్కన్న అసలు ఆలోచనకు బీజం వేసింది 'ఈగ'. ఎలాంటి స్టార్ కాస్ట్ లేకుండా, హీరోనే లేకుండా కేవలం 'ఈగ'ని ప్రధాన వస్తువుగా చేసుకుని రాజమౌళి తెరకెక్కించిన ప్రతీకార చిత్రం ఏ స్థాయి సంచలనాలు సృష్టించిందో అందరికి తెలిసిందే. కథని నమ్మి ముందుకు వెళితే ఎలాంటి ఫలితాలని సాధించవచ్చో ఈ సినిమాతో నిరూపించిన జక్కన్న అప్పుడే 'బాహుబలి'కి బాటలు వేసుకున్నారంటారు సినీ జనం. రెండు జన్మల కథగా 'మగధీర'ని తెరకెక్కించిన జానపద, చారిత్రాత్మక చిత్రాలతో ప్రేక్షకులతో పాటు బాక్సాఫీస్ని ఓ ఊపు ఊపేయవచ్చని నిరూపించారు. ఈ సినిమాని కూడా 'బాహుబలి' ప్రాజెక్ట్కు ఓ ట్రయల్ ప్రాజెక్ట్గా భావించారనే కామెంట్లు కూడా ఆ తరువాత వినిపించాయి. 'బాహుబలి'తో అద్భుతం చేశారు. ఏ దర్శకుడు చేయని, ఊహించని సాహసం 'బాహుబలి'. తెలుగు సినిమా రూ.50 కోట్లు కూడా సాధించని టైమ్లో వంద కోట్లకు మించిన బడ్జెట్తో ఈ సినిమాని ఓ ప్రయోగాత్మకంగా తెరకెక్కించారు. దర్శకుడిగా ఓ సాహసం చేశారు. అదే భారతీయ సినిమా రూపరేఖల్ని ప్రపంచ పటంలో సమూలంగా మార్చివేసింది. తెలుగు సినిమా అంటే ప్రపంచ సినిమా ఆశ్చర్యంగా తలెత్తి చూసేలా చేసింది. దీనికి కొనసాగింపుగా చేసిన 'బాహుబలి 2' ఇండియన్ బాక్సాఫీస్ వద్ద, వరల్డ్ బాక్సాఫీస్ వద్ద వండర్స్ క్రియేట్ చేసింది. చరిత్ర సృష్టించింది. భారతీయ సినిమా అంటే ఇదని నిరూపించింది. ఈ సిరీస్ సినిమాల తరువాతే తెలుగు సినిమా మార్కెట్ ప్రపంచ స్థాయికి చేరింది. ఇప్పుడు ప్రతి సినిమా పాన్ ఇండియా అంటున్నాంటే అది జక్కన్న ఘనతే. 'ఆర్ ఆర్ ఆర్'తో ఊహించని అద్భుతాన్నిసృష్టించారు. అందని ద్రాక్షగా మారిన ఆస్కార్ని సైతం అందించి ఇండియన్ సినీ చరిత్రలోనే సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. త్వరలో మహేష్ బాబుతో తెరపైకి తీసుకురాబోతున్న ప్రాజెక్ట్తో భారతీయ సినిమా కీర్తి పతాకాన్ని హాలీవుడ్ యవనికపై సగర్వంగా ఎగురవేయబోతున్నారు. భారతీయ సినిమాకు కీర్త ప్రతిష్టలని తెచ్చిపెట్టి తలెత్తుకునేలా చేసి దర్శకధీరుడు రాజమౌళి పుట్టిన రోజు సందర్భంగా ఆయన ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, మరెన్నో పాన్ ఇండియా స్థాయికి మించి బ్లాక్ బస్టర్లని దక్కించుకోవాలని కోరుకుంటూ ఆయకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తోంది.

## మ్యూజిక్ డైరెక్టర్ థమన్ కాపీ ట్యూన్లు

టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ గా థమన్ కొన్నాళ్లగా ఇండస్ట్రీని ఏల్తున్నాడు. స్టార్ హీరోల చిత్రాలన్నింటికీ ఆయన సంగీతం అందిస్తున్నారు. ఇలా వరుసగా సినిమాలు చేయడంతో డీఎస్పీని సైతం పక్కకు నెట్టేసాడని ప్రచారం సాగుతుంది. థమన్ సంగీతం అందిస్తోన్న సినిమాలు హిట్ అవ్వడంతో పాటు..కమర్శియల్ యాస్పెక్ట్ లో థమన్ కనెక్ట్ చేయగల్గుతున్నాడని దర్శకుల అభిప్రాయం. పైగా ఇండస్ట్రీ హిట్ ట్రాక్ ఉన్న వాళ్లవైపే చూస్తుంది. ఆ కోణంలో థమన్ టాలీవుడ్ లో బిజీ అయ్యాడు. ది వరస్ట్ సైతం అందించగలడు అనే విమర్శలు తొలి నుంచి ఉన్నాయి. ముఖ్యంగా థమన్ ట్యూన్లు రొటీన్ గా ఉంటాయని...ప్రతీ పాటకి డ్రమ్స్ ని విపరీతంగా వినియోగిస్తాడని కొన్ని రకాల విమర్శలున్నాయి. దీనిపై దివంగత దర్శకరత్న దాసరి నారాయణరావు సైతం పబ్లిక్ గా థమన్ ని హెచ్చరించారు. సంగీతంలో కొత్తదనం కావాలని...ఊక దంపుడు వద్దంటూ సలహాలిచ్చారు. అలాగే సోషల్ మీడియాలో విమర్శలు గట్టిగానే తెరపైకి వచ్చాయి. దీంతో థమన్ లో కొంత ఛేంజ్ కనిపించింది. కొన్ని



విమర్శలకు చెక్ పెడుతూ తనదైన మార్క్ సంగీతం తో ఫ్రెష్ ఫీల్ అందించాడు. అయితే తాజాగా థమన్ మళ్లీ పాత ట్రాక్ లోకి వెళ్లిపోతున్నట్లు కనిపిస్తోంది. ఇటీవలే రిలీజ్ అయిన 'స్కంద' సంగీతం విషయంలో విమర్శలు ఎదుర్కొన్నాడు. రొటీన్ సంగీతం అందించాడని విమర్శించారు. అలాగే 'ఓజీ' టీజర్ కి ఇచ్చిన స్కోర్ కూడా కాపీ అంటున్నారు. ఇక రీసెంట్ గా రిలీజ్ అయిన 'భగవంత్ కేసరి' ట్రైలర్ మూస స్కోర్ కనిపించింది. 'బ్రో 'టీజర్ కి అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ గుర్తుకొస్తుందంటూ నెటిజనులు కామెంట్లు పెడుతున్నారు. దీంతో తన సినిమా సంగీతానే తానే మరోసారి కాపీ కొట్టాడంటూ విమర్శలు తప్పలేదు . అంతకు ముందు 'గాడ్ ఫాదర్' కి సంగీతం అందించినప్పుడు ఇలాంటి విమర్శలే ఎదుర్కొన్నాడు. ఇలా ఎన్ని విమర్శలొచ్చినా థమన్ మాత్రం మారండం లేదు. మార్పు చేస్తున్నట్లే చేసి మళ్లీ పాత రూట్లోకి వెళ్లిపోతున్నాడు. మరి పని ఒత్తిడి కారణంగా చేయలేక పోతున్నాడా? ఇంకేవైనా కారణాలు? ఉన్నాయా? అన్నది తెలియదు గానీ... ఈ మూస సంగీతాన్ని ఆయా చిత్ర దర్శకులు ఎందుకు కాపీ క్యాట్ ..రిపీటెడ్ మ్యూజిక్ ఇస్తున్నాడని కనిపెట్టలేకపోతున్నారు? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇది ఫలానా సినిమా మ్యూజిక్ అని ఆయా దర్శకులకు తెలియక అలా జరుగుతుందా? లేక థమన్ ని ప్రశ్నిస్తే సినిమాకి సంగీతం అందించదని? మాట్లాడటం లేదా? అన్నది అర్థం కానీ సందేహం. సినిమా ఫ్లాప్ అయితే ఆ బాధ్యత మొత్తం తీసుకోవా ల్సింది కేవలం దర్శకుడు మాత్రమే. ఆ సినిమాకి సంగీత దర్శకుడి ఎంపిక ఛాయిస్ కూడా దర్శకుడిదే. అలాంటప్పుడు రొటీన్ ట్యూన్లు ఇస్తుంటే? ప్రశ్నించకపోవడం ఏంటి.

# మంచులక్ష్మి బ్లాస్టింగ్





మంచు మోహన్‌బాబు కూతురుగా టాలీవుడ్‌లో అందరికి సుపరిచితం అయిన బ్యూటీ మంచు లక్ష్మి. ఈమె నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపుని క్రియేట్ చేసుకుంది. హీరోయిన్‌గా కాకపోయిన ఫిమేల్ సెంట్రిక్ మూవీస్ తో తనదైన ముద్రని స్వాఎప్టించుకుంది. ఇప్పటికే టాలీవుడ్‌లో కొంతమంది ఫిమేల్ సెంట్రిక్ స్టోరీస్‌తో మంచు లక్ష్మిని లీడ్‌గా మూవీస్ చేస్తూ ఉంటారు. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు సినిమాలు ఉన్నాయి. రీసెంట్ గా ఒక మూవీ ఫస్ట్ లుక్ వచ్చింది. థ్రిల్లర్ జోనర్ కథలతో మంచు లక్ష్మి ఎక్కువగా మూవీస్ చేస్తోంది. సినిమాలకంటే బయట మంచు లక్ష్మి లైఫ్ స్టైల్ ఎక్కువగా సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంటుంది. ఆమె మాట్లాడే విధానం అమెరికన్ స్లాంగ్‌తో ఉంటుంది. ఈ కారణంగానే మంచు లక్ష్మి మీద అందరూ మీమ్స్ క్రియేట్ చేస్తూ ఉంటారు. అలాగే హీరోయిన్స్‌తో మంచి రిలేషన్ షిప్ మెయింటేన్ చేస్తూ ఉంటుంది. టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ అయిన వాళ్ళు అందరూ ఇంచుమించుగా మంచులక్ష్మితో మంచి బాండింగ్ కొనసాగిస్తారు. ఈ మధ్య సోషల్ మీడియాలో మంచు లక్ష్మి యాక్టివ్ అయ్యారు. డ్రెస్సింగ్ స్టైల్ తో కాస్తా షాక్ ఇస్తున్నారు. హీరోయిన్స్ కి ఏ మాత్రం తీసిపోకుండా బోల్డ్ ఫోటోషూట్ లకి ఫోజులు ఇస్తున్నారు. తాజాగా మంచు లక్ష్మి బర్త్ డే పార్టీకి సంబందించిన వీడియో ఆమె తన ఇన్ స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. పింక్ కలర్ షార్ట్, టాప్ ధరించి చిన్నపిల్లలా మారిపోయి పార్టీలో మంచు లక్ష్మి ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నారు. ఈ బర్త్ డే పార్టీకి ఇండస్ట్రీలో ఆమెతో క్లోజ్‌గా ఉన్న హీరోయిన్స్ అందరూ అటెండ్ అయ్యారు. బర్త్ డే ఈవెంట్ లో ఫుల్ ఫన్ తో ఆమె అందరిని పలకరిస్తూ సెలబ్రేట్ చేసుకున్న విధానాన్ని వీడియోగా ఇన్ స్టాలో షేర్ చేయడంతో అది కాస్తా వైరల్ అవుతోంది. కాంబినేషన్ అయితే ఈ వీడియోలో మంచు లక్ష్మి వేసుకున్న డ్రెస్ పై కొంతమంది నెటిజన్లు నెగిటివ్ కామెంట్స్ చేస్తున్నారు. కొంతమంది అయితే వేరే విధమైన కామెంట్స్ పెట్టి ట్రోల్ చేస్తున్నారు. మెజారిటీ ఫాలోవర్స్ మాత్రం మంచు లక్ష్మి డ్రెస్‌లో చాలా అందంగా ఉన్నారంటూ కితాబు ఇస్తున్నారు. ఈ పార్టీలో రకుల్ ప్రీత్ సింగ్, తాప్సి లాంటి స్టార్ యాక్టర్స్ కూడా సందడి చేశారు.

# కవ్వించే టాప్‌లెస్ అందాలు



క్రేజీ ఫెలో సినిమా తో హీరోయిన్ గా టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ మిర్నా మీనన్. ఈ అమ్మడు మొదట తమిళ సినిమా ల్లో నటించడం ద్వారా గుర్తింపు దక్కించుకుంది. ఆ తర్వాత మలయాళం లో కూడా ఈ అమ్మడు నటించి అక్కడి ప్రేక్షకుల మనసు దోచుకుంది. అంతే కాకుండా అందాల ఆరబోత చేసి కవ్వించింది. తమిళ్, మలయాళం మరియు తెలుగు లో సినిమా లు చేయడం ద్వారా ఎంతో పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ మిర్నా మీనన్ ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనం స్వాఎప్టిస్తోంది. స్టార్ హీరోయిన్స్ కి ఏమాత్రం తగ్గకుండా అందాల ఆరబోత చేస్తూ కవ్విస్తోంది. కవ్వింపులు క్లీవేజ్ షో చేస్తూ బాబోయ్ అనిపించింది. ఈ రేంజ్ కర్వ్ లు చూపిస్తూ ఉంటే మతి పోతుంది అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ అందం ను చూస్తూ ఉంటే ముందు ముందు స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ అన్నట్లుగా సినిమా లు చేసే అవకాశాలు ఉన్నాయి అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల విందు చేసే మిర్నా ఈసారి అంతకు మించి అన్నట్లుగా కన్నుల విందు చేస్తుంది. టాప్ లెస్ అందాలతో క్లీ వేజ్ షో చేస్తూ కవ్విస్తోంది. ఈ అందాల విందుకు ఎంతటి వారైనా కూడా ఫిదా అవ్వాల్సిందే అన్నట్లుగా నెటిజన్స్ చర్చించుకుంటున్నారు. ఈ రేంజ్ అందాల ఆరబోత చేస్తే ముందు ముందు కచ్చితంగా టాప్ స్టార్ గా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# లారెన్స్‌ని వెంటాడి వేధిస్తున్నాయా?

రాఘవ లారెన్స్ కొంత కాలంగా హారర్ సినిమాలతోనే బిజీ అయిన సంగతి తెలిసిందే. 'ముని-2' నుంచి ఎక్కువగా ఆ తరహా సినిమాలే చేస్తున్నాడు. హారర్ థ్రిల్లర్ సక్సెస్ కి సీక్వెల్స్ చేసే పనిలోనే నిమగ్నమయ్యాడు. గత రెండు..మూడేళ్లగా ఆ జానర్ కి పూర్తిగా అంకితమైపోయాడు. 'కాంచన-3'. ..'రుద్రన్'.. 'చంద్ర ముఖి-2' అంటూ దెయ్యాలు..ఆత్మలతోనే ప్రయాణం చేసాడు. ఇతర ఏ జానర్ చిత్రాలు టచ్ చేయలేదు. స్వీయా దర్శకత్వంలో చేసిన సినిమాలు.. ఇతర దర్శకులతో చేసిన సినిమాలు కూడా అదే కొవకు చెందినవి. ఇటీవలే 'చంద్ర ముఖి-2'తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు గానీ..అది ఆశించిన ఫలితాన్ని సాధించలేదు. ఈ నేపథ్యంలో 'కాంచన -4' ఎప్పుడు చేస్తున్నారు? అంటే లారెన్స్ ఆసక్తికర సమాధానం ఇచ్చారు. 'దెయ్యాల మీద సినిమాలు చేసి మనశ్శాంతి కోల్పోయాను. రాతళు కూడా కలలోకి ఆ సినిమాలే వస్తున్నాయి...దెయ్యాలతో కలిసి నిద్రపోతున్నాను. దీంతో నా మైండ్ పిచ్చి పిచ్చిగానూ మారిపోయింది. కానీ ఏదో ఒక రోజు కాంచన-4 తప్పకుండా చేస్తాను' అని అన్నారు. మొత్తానికి వరుసగా దెయ్యాల సినిమాలు చేయడంతో లారెన్స్ బాగా డిస్టబెన్స్ కి గురైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి వాటినుంచి రిలాక్స్ అయ్యేందుకు ఆజానర్ కి భిన్నమైన సినిమాలు చేస్తన్నాడు. 'ఇటీవలే 'జిగర్తాండ్ డబుల్ ఎక్స్' షూటింగ్ పూర్తిచేసాడు. ప్రస్తుతం ఆ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. సినిమా విజయం సాధిస్తుందన్న ధీమాని వ్యక్తం చేసాడు లారెన్స్ . కార్తీక్ సుబ్బరాజ్ మేకింగ్‌కి ఫిదా అయినట్లు తెలిపారు. అలాగే మరో తమిళ్ సినిమా కూడా సెట్స్‌లో ఉంది. అయితే వరుసగా కోలీవుడ్‌లో నే సినిమాలు చేస్తున్నారు తప్ప తెలుగులో మాత్రం సినిమాలు చేయలేదు. ఇక్కడ లారెన్స్ కి మంచి పేరుంది. మంచి పరిచయాలున్నాయి. నటుడిగా...దర్శకుడిగా అతనితో సినిమాలు చేయడానికి అంతా సిద్దంగానే ఉన్నారు. ఇతర భాషల హీరోలంతా టాలీవుడ్ కి జంప్ అవుతుంటే లారెన్స్ మాత్రం అనువాద చిత్రాలతోనే మెప్పిస్తున్నారు.



# వెంకీ క్రేజీ కాంబో



విక్టరీ వెంకటేష్ ప్రస్తుతం శైలేష్ కొలను దర్శకత్వంలో సైంధవ్ మూవీ చేస్తున్నారు. ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. యాక్షన్ ప్యాక్డ్ మూవీగా ఈ సినిమాని శైలేష్ కొలను తెరకెక్కిస్తున్నారు. శ్రద్ధా శ్రీనాథ్ ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా మూవీగా ఈ సినిమా సిద్ధం అవుతోంది. దీని తర్వాత విక్టరీ వెంకటేష్ దిల్ రాజు బ్యానర్ లో మూవీకి కమిట్ అయ్యారంట. ఎఫ్ 2 సిరీస్ ద్వారా విక్టరీ వెంకటేష్ తో దిల్ రాజు రెండు హిట్స్ ని సొంతం చేసుకున్నారు. ఈ సారి సోలోగా వెంకటేష్ తో మూవీ చేయాలని దిల్ రాజు ప్లాన్ చేస్తున్నారు. ఈ ఏడాదిలో బలగం సినిమాతో కమెడియన్ వేణు దర్శకుడిగా టర్న్ అయ్యి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. దిల్ రాజు సెకండ్ బ్యానర్ లో వచ్చిన ఈ చిన్న సినిమా సూపర్ సక్సెస్ ని అతనికి అందించింది. దీంతో వేణుతో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ లో మరో మూవీ చేస్తానని దిల్ రాజు గతంలోనే ప్రామిస్ చేశారు. దసరా మూవీతో శ్రీకాంత్ ఒదేల సూపర్ హిట్ కొట్టాడు. సుకుమార్ శిష్యుడిగా పరిచయం అయిన గురువు నీడ తనపై పడకుండా సోలోగా ప్రూవ్ చేసుకున్నారు. వంద కోట్ల మూవీని నానికి అందించాడు. దిల్ రాజు శ్రీకాంత్ ఒదేలతో ఒక మూవీకి అడ్వాన్స్ ఇచ్చి ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు దర్శకులతో ఒకరితో విక్టరీ వెంకటేష్ హీరోగా మూవీ చేయాలని దిల్ రాజు ప్లాన్ చేస్తున్నారంట. వీరిలో ఒకరు వెంకటేష్ కోసం కథ సిద్ధం చేసుకున్నారంట. త్వరలో నేరేషన్ ఇవ్వడానికి కూడా రెడీ అవుతున్నారు. ఒక వేళ కథ నచ్చితే ఈ కాంబినేషన్ సెట్స్ పైకి వెళ్ళే అవకాశం ఉందంట. త్వరలో దీనికి సంబందించిన క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. విక్టరీ వెంకటేష్ ప్రస్తుతం తనకి సెట్ అయ్యే కథలని ఎంపిక చేసుకుంటూ స్లో ఫేజ్ లో మూవీస్ చేస్తున్నారు. గురు, నారప్ప సినిమాల తర్వాత గ్యాప్ తీసుకొని శైలేష్ కొలనుతో సైంధవ్ మూవీ చేస్తున్నారు. అయితే ఇకపై ఏడాదికి ఒక సినిమా ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నట్లు టాక్ వినిపిస్తోంది. అందుకే సైంధవ్ మూవీ రిలీజ్ కి ముందే మరో సినిమాని ఎనౌన్స్ చేయడానికి సిద్ధం అవుతున్నారని టాక్. అనుదీప్ కేవీతో సురేష్ బాబు వెంకటేష్ హీరోగా ఒక సినిమా చేయాలని అనుకున్నారు. అయితే స్టోరీ సంతృాఎప్తికరంగా లేకపోవడంతో సురేష్ బాబు దానిని పక్కన పెట్టినట్లు తెలుస్తోంది.

# ప్రభాస్ అంటే భయం?

ఒకరు తప్పు చేశారని, జాగ్రత్త పడలేదని గమనిస్తే మరొకరు ఆ తప్పులు చేయడానికి ఇష్టపడరు. అవి జరక్కుండా జాగ్రత్తలు పడుతుంటారు. భయం, భయంగా అడుగులు వేస్తుంటారు. ఇప్పుడు బాలీవుడ్ హీరో రణ్ బీర్ కపూర్ కూడా అదే ఫీల్ అవుతున్నాడా? అంటే బాలీవుడ్ వర్గాలు అవుననే సమాధానం చెబుతున్నాయి. ప్రభాస్ని చూసి రణ్ బీర్ కపూర్ ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నాడని అంటున్నారు. వివరాల్లోకి వెళితే..పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తొలి సారి శ్రీరాముడిగా నటించిన మూవీ 'ఆదిపురుష్'. రామాయణ ఇతిహాసం ఆధారంగా అత్యంత భారీ బడ్జెట్తో రూపొందిన ఈ మూవీని టి సిరీస్ బ్యానర్పై ఓం రౌత్ రూపొందించారు. దాదాపు 500 కోట్ల బడ్జెట్తో గ్రాఫిక్స్ ప్రధానంగా తెరకెక్కిన 'ఆదిపురుష్' ఏ విషయంలోనూ అభిమానుల్ని, ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేకపోయింది. అంతే కాకుండా దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్గా మారి విమర్శలని ఎదుర్కొంది. రామాయణ ఇతిహాసాన్ని వక్రీకరిస్తూ ఈ సినిమాని రూపొందించారని, పాత్రలని చూపించిన తీరు, మేకోవర్ హిందువులని కించపరిచేలా ఉన్నాయని, రామాయణ గాథని అపహాస్యం చేస్తున్నాయని పలు రాష్ట్రాల్లో ఈ సినిమా టీమ్పై కేసులు నమోదు కావడం తెలిసిందే. ఇదిలా ఉంటే రామాయణ ఇతిహాసం ఆధారంగా 'దంగల్' ఫేమ్ నితీష్ తివారీ ఓ భారీ సినిమాకు శ్రీకారం చుడుతున్నారు. మధు మంతెనతో పాటు మరి కొంత మంది బాలీవుడ్ నిర్మాతలతో కలిసి గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్ నిర్మించబోతున్నారు. దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. ఇందులో శ్రీరాముడిగా రణ్ బీర్ కపూర్ నటించనుండగా, సీత పాత్రలో సాయి పల్లవి కనిపించబోతోంది.




వచ్చే ఏడాది ప్రథమార్థంలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కాబోతోంది. 'ఆదిపురుష్' ఫలితాన్ని, ఈ సినిమా ఎదుర్కొన్న విమర్శలని దృష్టిలో పెట్టుకుని దర్శకుడు నితీష్ తివారీ, హీరో రణ్ బీర్ కపూర్ జాగ్రత్తలు తీసుకుంటున్నారట. అంతే కాకుండా శ్రీరాముడి పాత్ర కోసం ఇప్పటి నుంచే మందుకు, మాంసాహారానికి దూరంగా ఉండాలని, రాముడి పాత్రని పూర్తి నిష్టతో చేయాలని రణ్ బీర్ కపూర్ నిర్ణయించుకున్నారట. ఇందు కోసం కొత్త డైట్ని ఫాలో అవుతున్నట్టుగా బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. 'కేజీఎఫ్' స్టార్ యష్ రావణ బ్రహ్మగా నటించనున్నారు. తనకు సంబంధించిన షూటింగ్ వచ్చే ఏడాది ద్వితీయార్థం నుంచి ప్రారంభం కానుందట. రెండు భాగాలుగా రూపొందనున్న ఈ క్రేజీ ప్రాజెక్టు సంబంధించిన ఫస్ట్ పార్ట్ 2025లో ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే మేకర్స్ అధికారికంగా ప్రకటించనున్నారు.

# అమీర్‌ఖాన్‌కి అదే సమస్య



మానసిక రుగ్మత పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు నిపుణులు హెచ్చరిస్తున్న సంగతి తెలిసిందే. డే బై డే మానసిక సమస్యలతో తనువు చాలిస్తోన్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. రకరకాల సమస్యలతో ఒత్తిడికి గురవ్వడంతోనే మానసిక రోగిగా మారాల్సి వస్తోంది. ఈ సందర్భంగా బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ ప్రత్యేకంగా ఓ వీడియోని రిలీజ్ చేసారు. తాను..తన కుమార్తె ఐరాఖాన్ ఎన్నో ఏళ్లగా మానసిక సమస్యల్ని ఎదుర్కుంటున్నట్లు మరోసారి గుర్తు చేసారు. దానికి సంబంధించి ప్రత్యేకంగా థెరపీ తీసుకుంటున్నామని.. ఇలాంటి సమస్య లుంటే ఇంట్లో చెప్పాల్సిందేనని...ఇందులో సిగ్గు పడాల్సిన పరిస్థితి లేదని అన్నారు. లెక్కలు నేర్చుకోవాలంటే స్కూల్ లో మ్యాథ్స్ టీచర్ దగ్గరకు వెళ్తాం. హెయిర్ కట్ చేయించుకోవాలంటే సెలూన్‌కి వెళ్తాం. అలాగే ఏ పని నేర్చుకోవాలన్నా.. తెలుసుకోవాలన్న ఆవృత్తిలో ప్రావీణ్యం సంపాదించిన వారి దగ్గరకు వెళ్లి సమస్యని పరిష్కరించుకుంటాం. కానీ జీవితంలో మనం చేయలేనివి...చేసుకోలేని పనులు కూడా చాలా ఉన్నాయి. ఆ పని తెలిసిన వారి సహాయం తీసుకోవడం ఎంతైనా అవసరం. మానసిక సమస్యని ఎదుర్కుంటున్న వారు తమ వ్యధని తామే ముందుగా గుర్తించి ఆయా నిపుణుల దగ్గరకు వెళ్లాలి. అందుకు అవసరమైన ప్రత్యేక థెరపీలు చేయించుకోవాలి' అని అన్నారు. అమీర్ ఖాన్ -ఐరాఖాన్ సొంతంగా ఓ థెరపీ సెంటర్ ని కూడా ప్రారంభించిన సంగతి తెలిసిందే. మానసిక సమస్యలున్న వారికి అందులోనే ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. కొన్నేళ్లగా ఈ సేవల్ని ఐరాఖాన్ దగ్గరుండి అంది స్తున్నారు. ఆమె కూడా మానసిక రుగ్మతని ఎదుర్కంటుంది. తనలా మిగతా వారు అనారోగ్యానికి గురికాకూడదని ఓ ఛారిటీ తరువున ఈ సేవా కార్యక్రమాలు అందిస్తున్నారు. ఇటీవలే తమిళ నటుడు విజయ్ పెద్ద కుమార్తె మీరా మానసిక సమస్యతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే.

# ఐదు పదులు దాటినా అదే అందం




హైదరాబాద్‌లో పుట్టి తెలుగు సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయి తక్కువ సమయంలోనే బాలీవుడ్ కు వెళ్లిన ముద్దుగుమ్మ టబు. నటి ఫరాహ్ చెల్లెలు అయిన ఈమె దివంగత హీరోయిన్ దివ్య భారతికి ప్రాణ స్నేహితురాలిగా టాక్. దర్శకేంద్రుడు రాఘవేంద్ర రావు టబును కూలీ నెం.1 సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేయడం జరిగింది. మూడున్నర దశాబ్దా లుగా సినీ కెరీర్ ను కొనసాగిస్తున్న ముద్దుగుమ్మ టబు. తెలుగు లో కొన్నే సినిమాలు చేసినా కూడా ఎక్కువగా ఉత్తరాది ప్రేక్షకులను అలరించే విధంగా బాలీవుడ్ సినిమాలను చేసింది. హీరోయిన్ గా సుదీర్ఘమైన కెరీర్ ను కలిగి ఉన్న టబు ఇంకా కూడా హీరో యిన్‌గానే వెలుగు వెలుగుతున్న విషయం తెల్సిందే. అయిదు పదుల వయసు దాటినా కూడా టబు అందం ఏమాత్రం తగ్గ లేదు. అందుకే హీరోయిన్ గా ఇంకా కూడా అందాల ఆరబోత చేస్తూ కన్నుల విందు చేస్తోంది. బాబోయ్ ఏంటి ఈ అందాల రచ్చ అంటూ చాలా మంది అభిమానులు సోషల్ మీడియాలో టబు ఫోటోలు చూసిన ప్రతి సారి అనుకుంటూనే ఉంటారు. తాజా గా టబు నెట్ ఫ్లిక్స్ ఓటీటీ కోసం ఖుఫియా అనే సిరీస్ ని చేసింది. ఆ సిరీస్ ప్రమోషన్ లో భాగంగా ఇలా అందాల ఆరబోత ఫోటో షూట్ తో రెచ్చిపోయింది. నిజంగా ఈమె వయసు అయిదు పదులా అనిపించే విధంగా ఈ ఫోటోల్లో టబు కనిపిస్తుంది. అయిదు పదుల వయసులోనూ మూడు పదుల వయసు ముద్దు గుమ్మ గా కనిపిస్తున్న టబు ఈ బ్లాక్ డ్రెస్ లో ఎల్లోర శిల్పం మాదిరిగా ఫోజ్ ఇస్తే నిజంగా ఎల్లోరా శిల్పమేనా అన్నట్లుగా ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ముందు ముందు మరిన్ని బాలీవుడ్ సినిమాలు, సిరీస్ లతో పాటు సౌత్ లో ముఖ్యంగా తెలుగు సినిమాల్లో టబు నటించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.




సూర్య చిత్ర
www.suryaa.com















రాక్షసకావ్యం

ఫొటోలుః హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED



డైసీ షాహ్స్